కథ

# మర బొమ్మలు

“అమ్మా! ఇకపై ఒంటరిగా ఈ పల్లెటూరిలో ఏం ఉంటావు? మాతో సిటీకి వచ్చేయమ్మా నువ్వు కూడా!” తల్లితో అన్నాడు సూర్యం తండ్రి కర్మకాండలన్నీ ముగిశాక.

“అవునత్తయ్యా! ఇన్ని రోజులంటే మేమెంత పిలిచినా మావయ్యగారు ఈ గ్రామంలోనే ఉండాలని పట్టుబట్టి మా దగ్గరకి రానేలేదు. ఇప్పుడు మావయ్యగారు లేరు. మీరు ఒంటరిగా ఉండేకన్నా మాతో సిటీ వస్తే నలుగురిలో కలిసి మీకూ కాస్త మార్పుగా ఉంటుంది!” అని మారాం చేయుటంతో కామేశ్వరమ్మకి సరే అనక తప్పలేదు.



అద్దేపల్లి సుచిత్రా దేవి

పల్లెలోని ఇంటికి తాళం పెట్టి, ఊరంతా పేరుపేరునా అప్పగింతలు చెప్తుంటే, పద్మ ఆశ్చర్యపోతూనే నవ్వుతూ అడిగింది "అబ్బ! మీకీ ఊరిలో అంతా కావలసిన వారేలాగున్నారు, అత్తయ్యా! బాప్‌రే! ఎంతమందికి చెప్తున్నారు! మరెంతమందిని పలకరిస్తున్నారు?"

"నిజమేనమ్మా! ఊరంతా కావలసినవారే. ఇప్పటి అనుబంధమా ఊరితో. దాదాపు నలభై ఏళ్ల నుంచీ ఇక్కడే ఉండినదాన్ని!" అంతటి అనుబంధాన్ని వదులుకుని వెళ్తున్నానన్న బాధతోనే, కొడుకు దగ్గరుండి తనను పట్నం తీసుకెళ్తున్నాడన్న ఆనందంతో అన్నది కామేశ్వరమ్మ.

000 000 000

నగరంలో సూర్యం ఏదో వ్యాపారం చేస్తూ బాగానే సంపాదిస్తున్నాడు. పద్మ కూడా పెద్ద చదువులు చదివింది కావటం వలన ఇంట్లో ఖాళీగా ఉండటం ఎందుకని ఉద్యోగం చేస్తూ మంచి జీతమే తెచ్చుకుంటున్నది. త్రీ బెడ్‌రూమ్స్ గల అన్ని ఆధునిక వసతులున్న ఫ్లాట్ కొనుక్కున్నారు. ఓ పడక గది తమకి, పిల్లలకో గది ఉండగా, కామేశ్వరమ్మకి ప్రత్యేకంగా ఓ గది కేటాయించారు. ఆమెకే లోటూ జరగడంలేదు. ఆమె నోరు తెరిచి ఏదైనా అడగాలే కానీ లేదు అనేవారే లేరు ఆ ఇంట్లో. ఎంతో గౌరవంగా, ఆత్మీయంగా ప్రవర్తిస్తున్నారు.

ఆమె ఎప్పుడూ దేనికీ ఎదురు చూడాల్సిన అవసరం రాదు. అన్నీ టైమ్ ప్రకారం, ఆటోమేటిగ్గా అమరిపోతున్నాయి. అయితే అదే ఆమెకు రానురానూ సమస్యయిపోయింది. ఏదో వెలితి!

ఆ ఇంట్లో అందరూ అన్నింటికీ పరుగులు పెడుతుంటే కామేశ్వరమ్మకి మాత్రం కాలం స్తంభించిపోతున్నట్లు అవసాగింది రానురానూ.

మిక్సీ, వాషింగ్ మిషన్, డిష్ వాషర్, వాక్యూమ్ క్లీనర్ల దగ్గర్నుంచి ఓవెన్, రొటీ మేకర్ ... అలా అన్ని పనులకీ మిషన్లున్నాయి పద్మకి. అన్ని వసతులూ, సౌకర్యాలున్నా రాత్రి పడుకునేటప్పుడు తప్ప ఎప్పుడూ కోడలు ఖాళీగా ఓ అరగంటసేపు కూర్చోగా గమనించలేదు కామేశ్వరమ్మ. ఇక కొడుకైతే ఉదయం, రాత్రి భోజనాల బల్ల దగ్గర తప్ప ఆమెకు కనిపించటమే అరుదు.

"ఈ మాయదారి సిటీలో తలుపులు తీసిపెడితే లక్ష్మి రావడం ఏమో కానీ, ఏ దొంగ వెధవో వచ్చి సర్వం దోచుకుపోగలడు! అసలు మీరైనా డోర్ హోల్‌లోంచి చూసే తలుపు తీయండి ఏ మధ్యాహ్నం వేళయినా!"



ఆఖరికి వాళ్లింటి పనిమనిషికి కూడా హడావుడే. ఏ పూటైనా దానితోనైనా కాసేపు మాట్లాడదామంటే అదీ ఇల్లు తుడుస్తూనో, బట్టలారేస్తూనో పని చేసుకుంటూనో మాట్లాడుతుంది కానీ అయిదు నిమిషాలు ఊరికే నిల్చోదు.

"మరీ ఏమిటే అలా ఎవరో తరుముకొస్తున్నట్లు పనిచేసుకువెళ్తావు, కాసేపు నిల్చోరాదూ?" అంటే

"తరుముకునే వస్తారమ్మా అయిదు నిమిషాలు లేటయినా! అయిదారిళ్లల్లో పనిచేసుకునేదాన్ని ... ఒక్కింట్లో కూర్చుని మాటలు పెట్టుకుంటే నాకెట్టా కుదురుద్దమ్మా?" అంటుంది.

ఇక ఇరుగూ పొరుగూ అని వీళ్లెళ్లటం, వాళ్లెవరన్నా రావటమో చూడలేదు కామేశ్వరమ్మ. అసలు మెయిన్ డోరు ఎప్పుడూ మూసే ఉంచాలిట!

ఓసారి ఎప్పుడూ సింహద్వారం అలా మూసి ఉంచటం మంచిది కాదని ఓ శుక్రవారం సాయంత్రం దీపాలవేళని తలుపు బార్లా తీసి ఉంచింది ఆమె.

సాయంత్రం పద్మ ఇంటికి రావటం, తలుపులు తెరిచి ఉండటం చూసి గాబరాగా ఇంట్లోకి వచ్చి హాల్లో అత్తగారు నిమ్మళంగా కూర్చుని ఉండటం చూసి నిశ్చింతగా నిట్టూర్చి, "హడలి చచ్చాను, అత్తయ్యా! మనింటి తలుపులిలా తీసి ఉన్నాయేమిటని ..." అంటూ వెంటనే తలుపు గడియ పెట్టేసింది.

"నేనే తీశానమ్మాయ్! అసురసంధ్య వేళ కదా అని ... దీపాలవేళ అలా తలుపులు మూసి ఉంటే లక్ష్మీదేవి ఎలా వస్తుంది?"


"ఈ మాయదారి సిటీలో తలుపులు తీసిపెడితే లక్ష్మి రావడం ఏమో కానీ, ఏ దొంగ వెధవో వచ్చి సర్వం దోచుకుపోగలడు! అసలు మీరైనా డోర్ హోల్‌లోంచి చూసే తలుపు తీయండి ఏ మధ్యాహ్నం వేళయినా!" అన్నది పద్మ.

బాధనిపించాయి కాస్త ఆ మాటలు కామేశ్వరమ్మకు.

"ఏమోనమ్మా పల్లెటూరి వాళ్లం కదా! ఇవన్నీ మాకేం తెలుసు?" అని చిన్నపుచ్చుకుంది.

అలా అని పద్మ, సూర్యాలకెవరూ స్నేహితులు లేరని కాదు.

ఏమిటో అంతా ఫోన్లలోనే మాట్లాడుకోవటం, ఎవరైనా ఇంటికి వచ్చినా ముప్పాతిక భాగం ఇంగ్లీషులోనే మాట్లాడుకుంటారు. అదే ఫాషనట. కామేశ్వరమ్మకేమీ అర్థం కాక తన గదిలోకి



# మరో ఏడు నాటకాలు

నాలుగు వందల సంవత్సరాలుగా నాటకాన్ని చూసే సత్సంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్న లండన్ నాటకరంగంలో 'మరో ఏడు నాటకాలు' పరిచయం. పాతనీ, కొత్తనీ మేళవించి, కళకి ఏనాడూ కాలదోషం పట్టదని ఈనాటికీ నిరూపిస్తున్న నాటక వైభవం. లండన్ వెస్టెండ్ రాత్రి పదిగంటలకి...కోఠీలో మిట్టమధ్యాహ్నం జనసందోహంలాగ ఉంటుంది. కనిపించే ప్రతీముఖంలోనూ మంచి నాటకాన్ని చూసిన ఆనందం తొణికిసలాడుతూంటూంది. ఈ ఆనంద సందోహానికి కారణం..నాటకమా? ప్రేక్షకులా?...వెరసి ఇంగ్లండు సంస్కృతికి నిదర్శనమా? ఏ సాయంకాలమైనా షేక్స్పియర్, షెరిడాన్, చెకోవ్, బెర్టోల్డ్ బ్రెక్ట్ మిమ్మల్ని పలకరిస్తారు. తరతరాల జీవన స్రోతస్విని మత్తుగా, మెత్తగా, కొత్తగా మీ నరాలలో పాకుతుంది. ఇదివరకులాగే మా పాఠకులకు ఏడు నాటకాలను ప్రముఖ నాటక రచయిత గొల్లపూడి మారుతీరావుగారు పరిచయం చేస్తారు. **త్వరలో....**

వెళ్లిపోయేది.

ఇక ఇంతకు ముందు ఎప్పుడో ఏడాదికో, రెండేళ్లకో వచ్చి ఒకటి రెండు రోజులుండిపోయే పింకీ, సన్నీ ఇప్పుడు "నానమ్మా! నానమ్మా!" అని ముద్దుగా పిలుస్తూ ఆమెకెంతో దగ్గరయ్యారు. ఇకపై తాను వాళ్లతోనే ఉండిపోతుంది కదాని రోజూ వాళ్లడిగినప్పుడు చెప్పేందుకని ఊరి నుంచి వచ్చేటప్పుడు బోలెడన్ని కథలు ఆలోచించి పెట్టుకుంది కామేశ్వరమ్మ. కానీ అవన్నీ వినేందుకు పిల్లలకి సమయమేదీ?

వాళ్ల స్కూలు ఇంటినుంచి దూరమట. పొద్దున్నే లేచి స్నానం అదీ కానిచ్చి యూనిఫారం వేసుకుని టిఫిన్ తినేసరికి స్కూల్ వేన్ వచ్చేస్తుంది. సాయంత్రం స్కూల్లోనే 'టెన్నిస్ కోచింగ్' కానిచ్చుకుని ఇల్లు చేరేసరికి ఆరవుతుంది. తర్వాత ట్యూషన్, హోమ్‌వర్క్‌లు. ఆ తర్వాత టీవీ ముందు కూర్చునే అన్నం తింటారు. అలాగే నిద్రపోతారు. శని, ఆదివారాలు కూడా వాళ్లకి తీరికుండదు. అప్పుడు స్విమ్మింగ్ క్లాసెస్, మ్యూజిక్ క్లాసులకని వెళ్తారు.

వెన్నెల్లో ఆరుబయట మంచాలపై పడుకుని కథలు చెప్పించుకోవటం, చుక్కలతో ఆడుకోవటం, తోటలు, ఏరుల వెంట స్వేచ్ఛగా తిరగటం ఆ పిల్లలకి తెలియదు. పండుగలు, తిరునాళ్లు తెలియవు. పండగంటే హాలీడే అని కొత్త దుస్తులు వేసుకుని, స్వీట్స్ తినడమే తెలుసు కానీ వినాయకచవితికి, శ్రీరామనవమికి తేడా తెలియదు. భోగిమంటలు, ఉగాది పచ్చళ్లు తెలియవు.

ఆ యాంత్రిక జీవితంలో పొద్దున్న లేచింది మొదలు కీ ఇచ్చిన బొమ్మల్లా కాలంతో పరుగులు పెట్టటమే వాళ్లకి తెలిసింది. అదేనా బాల్యం అంటే?

రేపు వాళ్లు పెద్దయ్యాక 'మా బంగారు బాల్యంలో ....' అని చెప్పుకునేందుకు వారికేమి అనుభూతులుంటాయి? మా చిన్నతనాన ఫలానా కార్టూన్ చూశాము, ఫలానా వీడియో గేమ్ ఆడాము అని చెప్పుకోవాల్సిందే కానీ ప్రకృతి ఒడి గురించి వారికేం తెలుస్తుంది? వారికి తెలిసిందల్లా బుక్స్, టీవీ, వీడియో గేమ్స్, కంప్యూటర్స్! వాటి ప్రభావం ... సన్నీకప్పుడే కళ్లజోడు.

కామేశ్వరమ్మకి మొత్తంమీద అదంతా తానేదో పెద్ద గందరగోళ లోకంలోకొచ్చి పడ్డట్లయింది. ఆ మరబొమ్మల్లో తానూ ఓ మరబొమ్మలా ఇమడలేకపోయింది.

ఓ రోజు కొడుకుతో చెప్పింది తనను మళ్లీ గ్రామానికే పంపేయమని.

"అదేమిటమ్మా నేనేమన్నా లోటు చేశానా?" బాధపడ్డాడు సూర్యం.

"అదేం లేదురా, అబ్బాయి! నాకెందుకో ఈ నగరపు గాలి సరిపడటం లేదంతే!" అని నచ్చచెప్పింది కోడలికి కూడా.

తల్లి మరీ మరీ చెప్పటంతో ఇక సరేనని తానే వచ్చి పల్లెలో వదిలివెళ్లాడు సూర్యం, కామేశ్వరమ్మని.

గ్రామంలో పేరుపేరునా తనకి తెలిసిన అందరితో నోరారా మాట్లాడుతూంటే ఆమెకి ఒడ్డున పడ్డ చేపకి తిరిగి నీళ్లల్లోకి వచ్చినంత హాయిగా అనిపించింది. ప్రాణానికేదో స్వేచ్ఛ దొరికినట్లయింది.

"ఇక్కడీ నగరంలో అలవాటు పడిన నీకు ఇకపై ఆ పల్లెటూళ్లో తోచదమ్మా! మళ్లీ నువ్వే వస్తానంటావు చూడు!" తనను పల్లెకి తీసుకొచ్చే ముందు కూడా సూర్యం అన్న మాటలు గుర్తొచ్చి తమ పల్లె పైరగాలి చల్లగా తాకుతుంటే మెల్లగా నవ్వుకుందామె. ■

